

నరపతి

అడివి బాపిరాజు గారు బి. ఏ.

౧

ఓ నరపతీ! నువ్వు ముప్పైయిద్దరు రాజకుమారులు మోసే వివిధ రత్న సువర్ణ పల్యంకికపై ఊరేగుతూ వుంటావు. గౌరీశంకర శృంగమహాహిమప్రదేశాలలో తిరుగాడే దేవమృగచామరాలతో నవ యౌవన చంద్రికాస్నాతలైన మహారాజకుమారికలు పదహారుగురు మంజుల కంకణకింకిణీస్వనాలు వెలయ నీకు సదా వీస్తూవుంటారు. నీవైభవం యక్షపతి కుబేరుడికూడా లేనే లేదు.

నరపతీ! నీక్రీగంటి ఎరుపులు చూడగానే హిమాలయాది పర్వతములు కదలిపోతాయి. సదా సంతోషంతో ఉప్పొంగే ఒంటి వాడైన సముద్రుడు ఇంకిపోతాడు. అశేషార్తిశోజ్వలితమైన నీ అంగుళీవ్యంజనములకు ఒక్కసారిగా ఇరువదియొక్క అక్షౌహిణులు గజతురగపదాతులు, సర్వసేనాబలాలు మృత్యువు ముందు కురికిపోతవి. మానవాకృతి నిబిడజనపదములు ఎడారులైతే మరుభూములు మహాపట్టణాలౌతవి. నీ బలసంపత్తి దేవచమూపతియగు కుమారునకే లేదు.

౨

ఆనరపతి ఒకనాడు ముప్పైరెండు మహారాజ్యాలకు పాలకులగు తన సామంతుల కుమారులు మోసే అందలమునుంచి దిగాడు. మంచి అందమైన వస్త్రాలు ధరించి అంతఃపురంలో, అంతటా ఏమాత్రం దారికైనా ఎడంలేకుండా అడ్డంగా పండుకొనివున్నారు తానుజయించిన లాతిరాజ్యాలనుంచిఖైదీలుగాపట్టుకొనివచ్చిన మంత్రులు, సేనానాయకులు, రాజకుమారులున్నూ — వాళ్లపైనుంచిరాళ్లుపొదిగిన బంగారపుచెప్పులతో నడుస్తూ తనమందిరం చేరాడారాజు. ఆ మందిరవైభవం! మచిలీపట్టణపు పల్యంకపురీ ప్రతిసీరాదులు, గంధాతిముక్తక, శ్రీపర్ణి శాదిదారువుల శిల్పములుగల సోపానసీపటలాయులు, దంతస్తంభాలు, రత్నఖచితసువర్ణసింహాసనాలు, సింహశార్దూల మృగాదన కృష్ణసారాది మృగచర్మాలు, సువర్ణధూపదీపస్తంభాలు, కాశ్మీరపు పట్టుపనిచేసిన దుకూలాంబరముల చాందినీలు, అందుండి క్రేలాడు నీలగారుత్మతలోహితక వజ్రముల దీపపుబుడ్లు, భీమ వాయుపుత్రాభిమన్యు రామరావణ సుందోపసుందాదివీరుల చిత్రలేఖనములు, స్ఫటిక రత్ననీలాది వివిధవర్ణ శిలలు, చంద్రశిలలు చెక్కిన శిల్పాలు.

ఆ నరపతివచ్చి పట్టుతలగడలు, పరుపులు, దిండ్లు వేసిన ఒక పీఠముపై అధివసించంగా పూర్ణచంద్రబింబాస్యలగు బాలికలు వచ్చి, కొందరు సువాసనలవెల్ల విసనకఱ్ఱలతో వీస్తున్నారు, కొందరు వీణాగీతాలతో కంఠాలు మేళవించి కాకలీధ్వనులతో పాటలుపాడుతూ వున్నారు; కొందరు పాదసేవచేస్తూవున్నారు; కొందరు వర్ణకంచే వరగారంతో ఆతనిదేహమునకు లేపూత పూయుచున్నారు.

ఆనరపతి మహాసత్వుడు, ఆజానుబాహువూ అయివున్నాడు. ఆతని విశాలమైనవక్షం హిమాలయపర్వతసానువులావుంది. ఆతని భుజాలు, చేతులు ఏనుగుకుంభాలు, తొండాలు. ఆనరపతి గౌరీశంకరశృంగంలా మహోన్నతరూపుడు. మల్లయుద్ధం గదాయుద్ధాలలో శక్తి తోమరం అవి అత్యంత నిపుణంగా వేయటంలో, యిరువదినాలుగు రకాలకత్తి సాములు, ఘాతము, గతి, వక్రము, ప్రతిఘాత, అపగతి, లక్ష్యము, వాటిల్లో అత్యంతంగా ప్రావీణ్యం వుంది. ధనుర్వేదంలో అర్జునుణ్ణి మించిపోతాడు. గజతురగశాస్త్రము లతనికి అశ్వినీ కుమారులకున్నట్లే అతిచిత్రంగా వచ్చును.

వ్యాసకర్త, చిత్రకారుడు

ఆనరపతి చాలా అందమైనవాడు. ఆతనిచూస్తే అప్సరసలు మొదలయిన దివ్యకామినులకూడా హృదయం కొట్టుకునేది. దేవతల్లో నే లేడు ఆతనితో సమానమైన సుందరమూర్తి. ఆతడు అన్ని కళల్లో, అన్ని శాస్త్రాలల్లో మహాసిద్ధి సంపాదించాడు.

సేనలు నడపడం, కొద్దిసేనలతో గొప్పసైన్యములను కూడా చీకాకుపరచి నాశనం చేయడం, ఘనవ్యూహాలు పన్నడం— వీటిల్లో ద్రోణాచార్యుడుకూడా అతనికి ఈడు కాడు. అతని సైన్యాల్లో భయంకరంగా యుద్ధము జరిగినప్పుడుకూడా భటులు ఎప్పుడూ కొద్దిగా నశించడం. రథగజతురగపదాతిదళాల ప్రతివీరుడు, సైనికుడు, సమ

ద్రాల్లో ఆనరపతియొక్క యుద్ధనౌకల నావికులు అందరూ అతడంటే మహాప్రేమతో వుంటారు. వారికి నచ్చినవాయకుడు; గొప్పగా ధనమిచ్చు ప్రభువు; వారి హృదయం రంజించే వీరుడు.

దేశాలన్నీ ఓడించాడానరపతి; కానుకలుకప్పాలుకొన్నాడు. రాజసూయయాగములు మూడు చేసాడాచిన్నతనంలోనే.

పాలనచేస్తూ వుంటే ఆరాజును ఆనరపతి హేళనచేయడం, ఆతన్ని తన మహాసభలో అగౌరవ పర్చడం.

నరుల్ని వాహనంగాచేసి నైరుతినిమించిన రాక్షసుడై నరబాధకుడై మహాఅందగాడై ఆనరపతి భయంకరభుజగంలా, చండమృగాదవంలా క్రూరసౌందర్యంతో విరాజిల్లుతూ వుండేవాడు.

3

ఆనరపతికి ప్రపంచమన్న కోపము; నరులన్న హేయము. ప్రజలందరు కాకులగుంపులు. వాళ్లచిత్తవృత్తులు అతిచంచలమైన సాగమంచులు. ఉత్తమపురుషులకు సామాన్యమానవులు బానిసలు, వాళ్లకి చాకిరీ చెయ్యడానికే అపసరాలు పుట్టింది. ఈ ప్రపంచంలో మహాసత్త్వులుతప్ప యింకెవ్వరూ తల యెత్తి తిరగడానికి స్వతంత్రం లేదు. వాళ్లు సామంతరాజులైతే నేం మండలాధిపతులైతే నేం అందరూ ఒక్కడికే శుశ్రూష చేయాలిసిందే.

ఆ నరపతితో సమానమైన సాదాకలవాళ్లు లేనేలేరు. ఏరాజైనా తనక్రిందివాడే. భరతదేశం అంతా దిగ్విజయయాత్రలుచేసాడు పదిహేనుసార్లు. కామరూప,వంగ, మగధ, మాళవ, మత్స్య,పాంచాల, కాశ్మీర, గాంధార, సింధు, బర్బర, కాంభోజ, అవంతి, ఘూర్జర, పులింద, కళింగ, పాండ్య, చేర, చోళ, కేరళాది సకలరాజ్యాలు ఆతనికి లోబడ్డాయి. ముప్ఫదియారు ద్వీపాలు సువర్ణ, యవ, కుశ, అపవర్ణ, జవన, సుమిత్ర, సింహళ, క్రౌంచాది ప్రాచ్యద్వీపములు, యవన, చంద్ర, అవరాంత,పారాగహరోమకాది ప్రతీచీద్వీపములు, వాటి ప్రభువులు ఆతని సాకాబలాలకు జోహార్లు చేసారు.

"ఆ నగపతి గౌరీశంకర శృంగంలా మహోన్నతరూపుడు."

అంతే మహాబలవంతుడై రాజ్యంచేస్తూ ఆనరపతి ప్రజాకంటకుడయ్యాడు. ప్రజలదగ్గిర పన్నులు ఎక్కువవసూలుచేయడమేకాదు; వాళ్లని దోచుకోవడమే కాదు; వాళ్లంటే వుండే నిరసనచేత వాళ్లకష్టసుఖాలు విచారించడంగాని, వాండ్లకు సౌకర్యాలు కలుగజేయించడం గాని, వాళ్లకు సరియైన న్యాయం కలిగేటట్టు చూడడం గాని సుతలామూ ఏమీన్నీ లేదు. తనకిందవుండే సామంతరాజులు ఎవరైనా తనమండలంలో ప్రజానురంజకుడై వారిని సకలధర్మయుక్తంగా పరి

౪

ఆరోజు ఆలా ఆమందిరంలో శయనించి వుండి మూలగా వీణవాయిస్తూవున్న ఒకదివ్యమోహన విగ్రహమైన చిన్నదాన్ని తన దగ్గరకు రమ్మని సైగచేసాడు ఆ నరపతి. ఆమెను వర్ణించాలంటే మనోహర సుగంధ కుసుమాలన్నీ మలగికలగిపోతవి; మందవలయశీతల పవనంకురాలు మాటుమణిగిపోతవి; మంజుల సౌదామినీలతలు మసకమసకై పోతవి.

ఇరువదివర్షాలు ప్రాయంవాడై ఆనరపతి వివాహము చేసుకొనలేదు. వివాహం ఆతనికేమీ ఇష్టంలేదు. స్త్రీఅంటేఅసహ్యము. జీవప్రపంచంలో హేయమైంది వనిత. వాళ్లు చాకిరీకొరకే కాని ఉద్వాహం చేసికోడానికా. ఆనరపతి ఘోటకబ్రహ్మచారి.

వణుకుతూ వచ్చింది ఆ కన్యక నరపతి ఎదుటకు. "భగత వర్షంలోవున్న అద్భుత సౌందర్య లావణ్యవతీగణములలోకెల్ల నువ్వు చాలా అందమైన దానవుటగా? నీ కన్నులు ఆనందంలో నిర్మలనీలాభ్రగంభీరపథముల తేలియాడి సర్వవర్ణాల మినుకాడు నక్షత్రాల్ని, విచారంలో జలప్రతిబింబితకాదంబినీచ్ఛన్నసంధ్యాకాంతుల్ని, రౌద్రంలో భయంకరకాలాహి ఫణాగ్రజ్వలితరత్నాల్ని—ప్రేమలో శరత్పూర్ణిమాచంద్ర చంద్రికాంచల స్వచ్ఛనర్తనాల్ని పోలుతవిటగా? అయితేఏం! నాకు నిన్నుచూస్తే యీ అసహ్యం ఎందుకు?" అని నరపతి అడిగినాడు.

ఆబాల మాటాడలేదు.

"నీ పిమ్మదుకైన దేహంతో, నీ కులికిపోయే వయ్యారంతో నిల్చున్నావు. హారాలతో వెలిగిపోతూవున్న నీకంఠాన్ని యీవేళ్లు నలిపివేస్తే యేంజేస్తావు?"

ఆబాల ఒకఅడుగు వెనక్కి వేసింది.

"ఉస్" అని ఆనరపతి ఆపీఠము పట్టుదిండ్లపై ఒరిగిపోయాడు. అతని కర్కశహృదయంలో ఏదో తీరజాలనివ్యథ.

పసిపిల్ల లానరపతికి హేయపదార్థములు. అతడు రాజ్యాలలో సంచరిస్తూవుంటే నిసుగులు కంటబడగూడదు. ఏతలిదండ్రులైనా నరపతి ఎదురుగా పోనిచ్చారా, ఆ తలిదండ్రులకు నూటయిరువది కొరడాదెబ్బలు; ఆశిశువుకు ఒక చిన్న బెత్తపుదెబ్బ.

ఆ నరపతిరాజ్యంలో వుండేప్రజలకి అతడంటే భయం. పరాయిరాజ్యాలల్లో ప్రజలకి ప్రాణభయమే. ఏ మిడతల దండులా, ఏమహామారిలా సైన్యాల్తో వచ్చిపడ్తాడో అనిభయం, ఎంతదూరాల్లోవుండే రాజ్యాలవారికిన్నీ కూడా.

౫

అతడు సర్వశాస్త్రాలు మూలబెట్టాడు; సంగీతాదిమనోహరకళలు మటుమార్చాడు; సభలు, రాజ్యాంగమంత్రాలోచనలు మరిచేపోయాడు. మంత్రులంటే అసహ్యాను. రాజపశువులుమోసే అందలం ఎక్కడం, సైన్యశిబిరంలోకి పోవడం; వాళ్లతో మాయాయుద్ధక్రీడలు సలుపుతూవుండడం-అదే అతనికి నిత్యక్రీడ.

మళ్లీ దిండ్లమీదనుంచి లేచాడు. "ఓబాలికా, నేనుచేసిన మహాయుద్ధాలలో కెల్ల ఉత్కృష్టమై రణరంగంలో, నాశక్తిని ఎవరును అంతగీతిగా కదల్పలేకపోయినటువంటి ద్వంద్వయుద్ధంలో నీ రాజ్యంసైన్యాలు, నీ తండ్రిసహాయనృపతులసైన్యాలు ముప్పదినాల్గక్షోహిణీల్ని, నీతండ్రిని ఓడించి నిన్ను చెరపట్టుకువచ్చా. ఏమిటి నిన్ను తీసుకువచ్చినలాభం? అచ్చరలకన్న అందం అనిచెప్పే ఈ రాజకన్యకలందరంటే నాకు జుగుప్సమాత్రమే, నువ్వంటే కోపంకూడానూ—కాని మాటలకే భయపడి వెనకంజవేసావే నువ్వు నావేటకుక్కల ముందర వేయుటకుకూడ పనికిరావు."

ఆబాలిక కళ్లు మిరుమిట్లు గొలిపాయి. ఆమె శ్వేతఫాలము, పాటలకపోలము, అరుణములైన పెదవులు కంపించినై. "ఓనరపతీ నీకడనున్నటువంటి కౌలేయకరాజాల్లో ఎట్టి భయంకరశునకాన్నయినా తీసికొనిరానిమ్ము; నన్నది ఏమిచేస్తుందో నీకన్నులు పారకిస్తవి గాక."

తొకతొక్కిన భుజంగంలా లేచాడానరపతి. సాయంకాలానికి సభ్యులు, తన ధనకటక మహాపట్టణంలోని ప్రజలు, సామంతులు; సైన్యాధిపతులు అందరూ మల్లరంగానికి రావాలని ఆజ్ఞపంపించాడు.

'ఏమిది రాజాజ్ఞ!' అని అందరూ చేరారు. అత్యంతవిశాలమైన మల్లరంగము కిటకిటలాడి పోయింది జనసమూహాలతో; మల్లరంగములో యిసుక రేణువులు ఆ అపరాహ్ణ సూర్యకిరణాల్లో తళుకుతళుకు మని పోతోంది.

నరపతి తేరిచూడచాలని వైభవంతో వచ్చాడు; ఆయుధపాణులైన స్త్రీభటులు పారా యిచ్చే అందలంలో వచ్చింది ఆ బాలిక. ఆ అబలారత్నాన్ని రణరంగంలోనికి తీసికొనివచ్చారు. నరపతి సింహాసనం ఆక్రమించాడు. ఆబాలిక చేతిలో ఒకబెత్తము మాత్రమున్నది.

నరపతి కన్నుల్లో అపహాస్యపు వెలుగులు తిరుగుతూ వున్నవి.

ఆ నరపతి చేతితో సంజ్ఞచేయగానే ఒక వైపునుంచి రాక్షసుడొకడు, భయంకర రూపంవాడు, జేవురించిన ఎఱ్ఱని రంగువాడు, మిట్టకోరలవాడు—చింపి జుట్టువాడు, మదించిన దేహంకలవాడు—ఎనిమిది అడుగుల పొడవువాడు—రాతిదిమ్మెల ఛాతీవాడు—మిడిగుడ్లవాడు—గట్టి బంగారపు గొలుసుతో ఒక శునకాన్ని పట్టుకొని రణరంగంలోకి దుమికాడు.

౬

మంచుకొండలకి వుత్తరంగా పరమేరు, మహామేరు, సుమేరు అను పర్వతాలున్నవి. మహామేరువే పశ్చిమద్వీపాల పర్వతపంక్తులకు, భరతఖండ, ఉత్తర కురుదేశ, యక్షదేశముల మహీధరశ్రేణులకు మాతృస్థానము. అక్కడ గాలిచొరజాలని అడవులున్నై; ఆ అడవుల్లోంచి ఒక రాక్షసుడు, పెద్దపులికన్న భయంకరమైంది, సివంగికన్న వేగం కలది, ఏనుగులాంటి సత్వంకలది, ఒక మృగదంశకమును తీసికొని వచ్చి, ఆ నరపతి గాంధారదేశంలో దండుతో విడిసి వున్నప్పుడు ఆతని దగ్గర నిల్చున్నాడు.

"ఓ రౌతుమీడా, నువ్వు నన్ను మల్లముష్టియుద్ధాల్లో గెలిస్తే నేనూ, సింహాల్నిచంపే నాకుక్కా నీకు బానిస లౌతాము. నవ్వోడి పోతావా? నీరాజ్యాల్లో నాయిష్టమైనట్లు ఒకనెలరోజులు వుండి నాఅడవులకు పోతా" అని ఆరాక్షసు డన్నాడు.

అమానవుణ్ణి ఎగాదిగా చూసాడానరపతి. వీరులతో యుద్ధం చేయడమే నరపతి జీవితం. సేనానాయకుల కెవరికీ యిష్టం లేకపోయినా వాళ్లు నరపతికి సలహా చెప్పలేరు. నిమిషంలో వాళ్ల ప్రాణం లేదన్న మాట శార్దూల చర్మపుచడ్డీతో ముందుకురికాడు నరపతి భుజాస్ఫాలనం చేస్తూ. రెండు మహాసముద్రాల్లా, మదపుటేనుగుల్లా, ఉన్నత పర్వతాలవలె వాళ్లిద్దరూ ఒక యామం పోట్లాడారు. రాక్షసుని బలం అనంతబలపూర్ణుడైన నరపతి జవయుద్ధనైపుణ్యము అతివిచిత్రము. రాక్షసుడు అలసిపడిపోతూ వున్నాడు; నరపతి బలమంతా కూడబెడ్తూవున్నాడు. ఒక్కసారిగ మెరుములా ఆరాక్షసుడు ఒళ్లుతెలియని అడవిదున్నపోతుల రెండుగుప్పిళ్లు పైకెత్తి తనవిరోధిశిరము ప్రయ్యలుచేయడానికి ఉరికాడు. నరపతి అంతకన్న అతివేగముగా కండలుకట్టిన ఎడమచేయి తలపైకెత్తి ఆరెండుదెబ్బలు అందుకొని కుడిచేయి గుప్పిటలో పిడుగ

* ఒక అడవిజాతి మనుష్యుడు.

లాంటి ఒకసమ్మెటపెట్టు ఆరాక్షసునిముఖంపై ప్రయోగించాడు. రక్తం కక్కుకుంటూ ఆరాక్షసుడు పడిపోయాడు.

* * * *

ఆరాక్షసుడు కుక్కతో రణరంగంలోకి వురికి ఆబాలికను ఎగాదిగా చూసి ఆబంగారుగొలుసు విప్పాడు. నవ్వే పెదవులు ఆమె అందాన్ని యిమమడిస్తూవుండగా భంగున తనమీదికి కోరలు తెరిచి వురికిన ఆభైరవానికంటె అమితవేగంతో ఆబాలిక పైకి ఎగ్గుకొని తనచేతిబెత్తముతో ఆకుక్కముట్టెమీద అగ్నిశిఖలాంటి ఒకదెబ్బ చురుక్కుమనిపించింది. ఆజాగిలం బాధచే ఉరుములాంటి అరపు అరచింది. కోపంతో వెనక్కితిరిగి బాలికపైకి ఉరకకే పరుగునవచ్చింది. ఆబాలిక మోముపై నవ్వు లేదు. మహాశక్తి తాండవమాడుతూంది ఆమెచేతిబెత్తం మేఘాల్లో మెరుపైంది. ఆసారమేయసింహము మొగముచుట్టూ ఆబెత్తం జళజళలాడింది. ఆకుక్క ఏమీతోచక ఒకముహూర్తము చైతన్యరహితమైంది.

ఇంతటిలోనే చురుక్కుమని సన్నని బెత్తపుదెబ్బ సరిగా ఆకుక్క కళ్లపై తగిలి కళ్లు మూతబడిపోయినవి. కెవ్వుమని ఆ సారమేయపతి భూమిపై మూతిమోప హృదయం కరిగే అరపు అరచినాడు. ఉరుమువంటి దాని గొంతుక కరిగిపోయింది.

ఆనక రాజము భయపడిపోయింది. ఏమియు తోచక తాత్కాలికంగా గ్రుడ్డి అయిపోయిన కళ్లతో నిల్చింది. దానిడొక్కలు, దేహమువణికిపోతూయి. ఆబాలిక ఆబెత్తముపారవేసి అత్యంతమార్దవస్వనాలతో ఆకుక్కదగ్గిరకు పోయి దానితల తనవడిలోవుంచుకొని దానిచెవిలో మాటలు చెప్పసాగింది. దానిఒడలు తుడిచింది. దాని కళ్లు ఒత్తింది. నీళ్లుకారుతూవున్న కళ్లువిప్పిం దాకుక్క; బాలిక మొగం చూసి గొంగురుధ్వనితో ఆమెమోము నాఘ్రాణం చేసింది. తన్నుఓడించిన ఆబాలిక్కి ఆకుక్కకు ప్రాణస్నేహం కుదిరిపోయింది. ఆబాలిక చురుకుమాటలతో ఆనకరాజముయొక్క కరకుతనం మటుమాయమై పోయింది. నీళ్లు సుడితిరుగు కమలనయనాలతో ఆబాలిక ఆకుక్కను ముద్దుపెట్టుకొని కౌగిలించుకొంది.

ఆమె జవ్వన నిలబడి ఆనరపతిదిక్కు చూసి "ఓనరపతీ, నువ్వు మహాబలవంతుడవట; మహాఖడ్గకృపాణయుద్ధాల్లో ప్రఖ్యాతి నొందినావట; నీకు నువ్వే సాటట. నువ్వు ఓడించినావని గర్వం పడుతూవున్న మార్తండదిగారే నాకు గురువు. నేనూ సమస్తాయుధాలు అవలీలగా వుపయోగించేకౌశలము కలదాన్ని. నీవు వీరుడవైతే నాతో కరవాలయుద్ధానికి రమ్ము. నువ్వు మహాబలవంతమైనదని అనుకునే ఈసారమేయము నాకు ఓడిపోయినది. దీనికన్నీ దీనిస్నేహితుడగు నీరాక్షసునకున్నూ పతివైన నిన్నూ నేను ఓడించేయగలను." అని కాంతులు మెరిసే మాపులు వెదచల్లుతూ ఆబాలిక అన్నది.

ఆనరపతికి కోపం వచ్చింది. ఆబాలికను ఆపాదమస్తకం చూశాడు. సింహాసనాన్నుంచి రెండంజల్లో ఆబాలికదగ్గిరకు వచ్చాడు. అతనితోపాటు, సామంతులు, మంత్రులు, సేనాధికారులు, ఉద్యోగులు, సభ్యులు, ప్రజాసమూహం అందరూ లేచారు.

ఆనరపతి ఆబాలికభుజంపట్టి తీక్ష్ణంగా ఆమెమోము చూసాడు. ఒక్కవెడనవ్వు నవ్వాడు. తనఅంగరక్షకబలాధికారికి తనకరవాలము తెమ్మని ఆజ్ఞయిచ్చినాడు. సింహాసనంపక్క ఆయుధపీఠము మీద వుంచిన నిశితకరవాలము— రత్నాలు పొదిగిన బంగారప్పిడిగలదాన్ని— కన్యాకుబ్జములో ప్రఖ్యాతివహించిన ఒకమహాసిద్ధుడు రచించినదానిని, ఓటమియెరుగని ఆ ఆయుధరాజమునుతీసి ఆ వీరుండులో నిలిపించినాడు.

"ఆబాలిక పైకితప్పుకొని......ఒకదెబ్బ చురుక్కుమనిపించింది."

ఆబాలిక, ఆ అంగరక్షకభటాధికారిని పిలిచి అతనిచెవిలో నేదేని ఒకరహస్యం చెప్పింది. అతడు ఆనరపతిఅనుమతితో రాజాంతఃపుర జన ముందువాటికి పోయి అక్కడ ఈబాలిక చేతికత్తెయైన ఒక అంగనదగ్గిరవున్న ఒక కుసుపాటిపెట్టె కొనివచ్చి ఆ బాలికముందుంచెను. ఆమె ఆ పెట్టె నొకపూట నొక్కి, తెరచి, అందుండి పట్టుసంచిలో నున్న ఒరగలకరవాలము నొకదాన్ని తీసింది. ఆవరనుండి సునాయాసంగా ఆ కరవాలము పైకిలాగి యుద్ధసన్నద్ధయై నిల్చింది. ఆవంకరకత్తికి దంతపుపిడే వున్నది. ఆకత్తిపై యిరవైనాలుగు అథర్వణవేదమంత్రాలున్నవి. ఆకరవాలము పూర్వకాలాన చంద్రునిహస్తాన్ని వెలిగిపోయేదని ఋషులు చెప్పుకొంటారు.

ఆనరపతి క్రూరనేత్రాలు ముడుచుకుని నలకలై తీక్ష్ణసూక్ష్మన్నలై పోయాయి. ఆబాలిక మోము శక్తిపూర్వకమైన హాసచంద్రికలు వెదచల్లుతూ నేవుంది.

వారిద్దరు యుద్ధం ప్రారంభించారు. సూక్ష్మకౌశలము కొంత చూపించాడానరపతి. ఆబాలిక వానినన్నింటినీ వడుమనే విరిచింది.

ముందున్న ఎడమకాలు వంచి కుడికాలు మనోవేగాన్ని ముందంజగా వేసి అడుగునుండి ఎదుటిఆయుధాన్ని తన ఆయుధంతో

మెరుములా పైకెత్తి ఆమె కేళి క్రిందివంపుగా త్రిప్పి కత్తిపిడి పట్టిన ముష్టియొక్క బొటనవేలిని పొడుచుటకు వర్తులకమని పేరు. ఆనరపతి అమితవేగాన ఆమెను నిరాయుధగా చేయుటకని ఆ నేర్పుచూపగానే ఆమెనవ్వుచు అతనికన్న అద్భుతమైన వేగంతో దానికి మారుఎత్తు వేసి తప్పుకొనుటే కాకుండా శూలవారియనుపేర బరగు మెలికతో తన కరవాలము అతని నొసటకు సూటిపెట్టింది. మహాకౌశల్యం గలిగినవాడగుటచేత ఆనరపతి అత్యాశ్చర్యంతో సంగున వెనక్కు దుమికినాడు.

అక్కడనుంచి ఖంగుఖంగుమని కత్తులుమోతలతో, ఝల్లుమను రాపిళ్లతో పన్నెండుముహూర్తములకాలము వారిద్దరు ద్వంద్వసమరం చేసినవారైనారు. కొంతకాలము ఆబాలిక మహాశక్తి అయినది. పక్కపోటులు, అడ్డకోతలు, నిలువుతీతలు, మెలికలు, వంపులు, అయిమలుపువేటులు వడివానలోని చినుకుల్లా ఆనరపతిమీట్టూవర్షింపచేసింది. వేటుకు అడ్డుపాటు, వంపుకు నిలువుతెంపు, మెలికకు జర్రునవాలుక, తీతకు పదునువేత, వీనితో ఆనరపతి ఒక్క అడుగే, ఒక్క అడుగే వెనక్కి తగ్గుతో ఏమరుపాటుకానిచూపుతో కాపాడుకుంటూ ఆ రంగంచుట్టూ మూడుసార్లు తిరిగాడు.

విచిత్రమైన నేర్పుతో ఆనరపతి ఒక్క గంతున నూతనగతులు ప్రారంభించి ఆబాలికను సుడిగుండములోని పువ్వులా ఆడించివేసినాడు. అంతకన్న మరియు మంచి విన్నాణంతో తన్ను రక్షించుకుంటూ ఆబాలిక ఏటుకు ఏటు, కోతకు కోత బదులిచ్చుచు వెనక్కి తగ్గినది.

ఆపోరాటము యింకను పది ముహూర్తములు సాగినది.

౮

ఏవేగాన వచ్చిందో, ఏ మెరుపుతో వచ్చిందో ఒక్క అతి సున్నితమైన వజ్రఘాతమువంటి పొడుపు; ఆ బాలికకు హృదయముకడ గాయము; చేతిలో కత్తి పట్టువీడి నవ్వుతో కళ్లుమూతపడ, "ప్రభూ నువ్వు విజయంగాంచినావు సుమీ" అని అంటూ దిగజారి రంగంగములో పడిపోయింది. ఆమె గుండెలనుండి చివ్వున రక్తపుజల్లులు పైపైకి వచ్చినది.

ఆ నరపతి వెర్రివాన్లా చూసాడు ఇటూ అటూ. పడిపోయిన ఆ మహారాజు కుమారిత, ఆవీరకన్యక వైపు దృష్టిపోనిచ్చాడు. అతని కేమిటో మతిపోయినట్లైంది. ఒక్కసారిగా తన్నెదిర్చిన ఈ తుచ్ఛ బాలిక కూలిపోయింది కదా అని సంతోషాన నిట్టూర్పువుచ్చాడు.

వెలువల మెరుపై, కారుమబ్బులలోనుంచి వెలిగిపోయే చంద్రకిరణాల పండై, వసివాడిపోయిన పూలదండలా వున్న ఆబాలిక మోము చూసాడు. ఏమిబుద్ధి పుట్టిందో తన కత్తి విసరి పారవైచి, చటుక్కున వంగి ఆబాలికను ఎత్తికొని తన హృదయానికి అదుము కొన్నాడు. ఆనరపతి కళ్లు నీటిచుక్కలు తిరిగినవి. "ఎంతటి రాకుండె ననిషిని! ఈదేవి పాదాలపూజకు తాకుటకైన అర్హుడనుకానే! తుచ్ఛ న్యాయంతో నాప్రాణానికి ప్రాణం, నా ఆత్మకు పరమేశ్వరి యైన నా దేవిని కరకుపిశాచివలె నరకునాన్నాను! దేవీ ఒక్కసారి కన్ను తెరవవా? పాపాత్ముడైన యీపాపిని క్షమించవా?" అని వెడికిపోవు కంఠస్వరంతో విలపించాడు.

"ప్రజాపీడియయు నగు మహారాజు ఆబాలికతో అధివసించి పరమపవిత్ర ప్రణయలీలాతన్మయుడై వున్నాడు."